క్లుప్తంగా

పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలి



మాట్లాడుతున్న కన్వీనర్ సంపత్‌కుమార్, పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్

అరకులోయ రూరల్: మండలంలోని 14 పంచాయతీల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం వేగవంతం చేయాలని మండల కన్వీనర్ పట్టాసి సంపత్‌కుమార్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్ అన్నారు. వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ఉన్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాని వేగవంతం చేయాలన్నారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా పంచాయతీ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, నాయకులు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా ఉండి పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. శ్రీను తదితరులున్నారు.

రోగులకు అన్నదానం



రోగులకు భోజనం అందజేస్తున్న స్వామీజీలు

రంపచోడవరం: మండల కేంద్రంలో రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞాయనందజీ మహరాజ్ మాట్లాడుతూ శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేసినట్టు చెప్పారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. శిబిరంలో వైద్యులు భాస్కర్, శ్రీనివాస్ రాయుడు, వెంకట సుబ్బారావులు సేవలందించారు. శిబిరంలో రోగులు, వారి సహాయకులకు అన్నదానం చేసినట్టు స్వామిజీ చెప్పారు.

రామన్నదొర నియామకంపై హర్షం



రంపచోడవరం: మండలంలోని పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జిగా జల్లేపల్లి రామన్న దొరను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌గా ప్రస్తుతం పనిచేస్తున్నార. తనకు పదవి రావడంపై రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తాన్నారు. సొసైటీ సభ్యులుగా బొబ్బా సత్యనారాయణ , చవలం బాబూరావుదొరను నియమించారు. రామన్నదొర నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఆత్మీయ వీడ్కోలు



రిటైర్డ్ హెచ్‌ఎం శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న మొకరాల శ్రీనివాస్ వలంటీర్ రిటైర్మెంట్ పొందారు. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం శ్రీనివాస్ చేసిన సేవలను కొనియాడారు. ఆయనకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి తదితరులు పాల్గొని ఆయనకు వీడ్కోలు పలికారు.

వైభవంగా పరశురామ జయంతి

తుమ్మపాల : పరశురాముని జయంతి సందర్భంగా పట్టణంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద పరశురామ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. సాయంత్రం ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహిళా కార్యవర్గ సభ్యులను పసుపు కుంకుమలతో గౌరవించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పేరూరి బోగలింగేశ్వరశర్మ, మండల అధ్యక్షుడు జయంతి నాగలింగశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



నువ్వుగంటిపాలెంలో కరపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ ఆనందరావు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి



గొందివలసలో ఇంటికి స్టిక్కర్‌ను అతికిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం, నాయకులు



గసభలో ఇంటికి స్టిక్కర్లు అతికిస్తున్న కన్వీనర్ సునీల్ తదితరులు

వై.రామవరం: మండలంలోని యర్రంరెడ్డిపాలెం గ్రామ సచివాలయం పరిధిలోని నువ్వుగంటిపాలెం, యర్రంరెడ్డిపాలెం గ్రామాల్లో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మిల సారథ్యంలో జగనన్నే మా భవిష్యత్తు...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గృహసారథులు, కన్వీనర్లు, బృందాలుగా గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. గత టీడీపీ ప్రభుత్వం చేసిన మోసాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. పారదర్శకంగా, పార్టీలకతీతంగా అందుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి, వైఎస్సార్‌సీపీకే మద్దతు ఇవ్వాలని కోరారు. గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించి, జగనన్న సంక్షేమ పథకాల స్టిక్కర్లు అతికించారు. ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ల సుబ్బలక్ష్మి, కన్వీనర్లు, గృహసారథులు కరణం కనకరాజు, మద్దికొండ భారతిబాబు, మడి బాబి తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: కొట్నాపల్లి పంచాయతీలోని ఎగమాల పాడు, మాసాడ, గొందివలస గ్రామాల్లో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలుచేస్తున్నారన్నారు. ఏజెన్సీలో మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం స్టిక్కర్లను అతికించారు. సర్పంచ్ కాకరి బొంజుబాబు, గృహసారథులు కాకరి వెంకటరావు, గెమ్మెలి అర్జున్,శివాజీ, జైరామ్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: మండలంలోని గసభ పంచాయతీ లోగెలి గ్రామంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. డీఎంయు జిల్లా అధ్యక్షుడు కిల్లో సునీల్ ఆధ్వర్యంలో గ్రామాల్లో సందర్శించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. గ్రామ సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం స్టిక్కర్లు అతికించారు. కన్వీనర్లు కొర్రా మహాదేవ్, సునీల్, వార్డు సభ్యురాలు శాంతి, గృహ సారథులు గోవర్ధన్, గోవింద్, గులాబి, తదితరులు పాల్గొన్నారు.



యర్రంరెడ్డిపాలెం గ్రామంలో పర్యటిస్తున్న నాయకులు

అనంతగిరి: మండలంలోని కివర్ల, గుమ్మకోట పంచాయతీల్లో సర్పంచ్‌లు ముత్యాలమ్మ, అప్పారావు ఆయా గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలోని ఇంటింటికీ వెళ్లి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, స్టిక్కర్లను అతికించారు. ప్రభుత్వ పాలనపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించారు.

శరవేగంగా వంతెన పనులు



బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్న దృశ్యం

డుంబ్రిగుడ: మండలంలోని లోగేలి బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గత టీడీపీ హయాంలో వంతెన కూలిపోయినా అప్పటి నాయకులు, ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదు. దీంతో ఈ వంతెన మీదుగా పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు తప్పలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కృషితో బ్రిడ్జి నిర్మాణానికి రూ.180.00 లక్షలు మంజూరయ్యాయి. దీంతో పనులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం 70 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలినవి త్వరలో పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. బ్రిడ్జి నిర్మాణంతో సుమారు 50 గ్రామాల గిరిజనులకు ఎంతో ఉపయోగం పడుతుందని గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నేడు, రేపు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన

గంగవరం: పంద్రప్రోలు పంచాయతీ నీలవరం, పోతందొరపాలెం తదితర గ్రామాల్లో సోమవారం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటారని ఎంపీడీవో బి.శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అప్పలరాజు, మండల ఇన్‌చార్జ్ రఘునాథ్ తెలిపారు.

దేవీపట్నంలో..

దేవీపట్నం: మండలంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మంగళవారం పర్యటించనున్నట్టు ఎంపీపీ కుంజం మురళి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం మూడు గంటలకు శరభవరంలో జరగనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

అధ్వాన దారితో అవస్థలు



పులుసుమామిడి మలుపు వద్ద రహదారిపైకి జారిపడ్డ కొండచరియలు

అనంతగిరి: మండలంలోని డముకు-నిమ్మలపాడు రహదారి వర్షాలకు అస్తవ్యస్తంగా మారింది. దీంతో స్థానిక వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెలరోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పులుసుమామిడి గ్రామ సమీపంలోని మలుపు వద్ద రహదారిపైకి కొండచరియలు జారిపడ్డాయి. అసలే ఇరుకుమార్గం కావడంతో ప్రయాణాలకు భయాందోళన చెందుతున్నారు. మలుపువద్దకు వచ్చేసరికి వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీశాఖ అధికారులు స్పందించి, కొండచరియాలను తొలగించాలని వాహనచోదకులు, స్థానికులు కోరుతున్నారు.

28న మండల సమావేశం

పెదబయలు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎల్.పూర్ణయ్య చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొండా వరహాలమ్మ ఆధ్వర్యంలో ఈనెల 28 ఉదయం 10 గంటల నుంచి సమావేశం జరుగుతుందని, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు వారి శాఖల ప్రగతి నివేదికతో హాజరు కావాలని కోరారు.

నేడు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

అడ్డతీగల: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అడ్డతీగలలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరగనున్న కార్యక్రమంలో మండల స్థాయిలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైన బొడ్లంక సర్పంచ్‌తో పాటు సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సన్మానించనున్నట్టు తెలిపారు. ప్రజాప్రతినిధులు అందరూ హాజరుకావాలని కోరారు.

చింతపల్లి: చింతపల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు చింతపల్లి ఎంపీడీఓ సీతయ్య ఆదివారం తెలిపారు. ఉదయం 11.30 గంటలకు ప్రధాని మోదీ ప్రసంగాన్ని లైవ్ ద్వారా వీక్షించే ఏర్పాటు చేశామన్నారు.అనంతరం స్థానిక స్వపరిపాలన సంస్థల అభివృద్ధి విషయంలో ఉత్తమ పనితీరు కనపరిచిన పలు పంచాయతీలను గుర్తించి ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రతిభ, ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామన్నారు. కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

గూడెంకొత్తవీధి: గూడెంకొత్తవీధి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు గూడెంకొత్తవీధి ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు ఆదివారం తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన పంచాయతీలను గుర్తించి ప్రశంసా పత్రాలు అందిస్తామన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

నూకాంబిక దర్శనానికి పోటెత్తిన భక్తజనం



నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

అనకాపల్లిటౌన్ : గవరపాలెం నూకాంబిక అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అనకాపల్లి జిల్లాతో పాటు పొరుగు జిల్లాలైన విజయనగరం, విశాఖ, పాడేరు, శ్రీకాకుళం నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనానికి హాజరుకావడంతో ఆలయంలో క్యూలైన్లు కిటకిటలాడాయి. పదో తరగతి పరీక్షలు పూర్తి కావడంతో విద్యార్థులు ఎక్కువగా హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది భక్తులు ఆలయ ఆవరణలో ఉన్న చలువ పందిళ్లలో వంటలు చేసి అమ్మవారికి నివేదించి, కుటుంబ సమేతంగా భోజనాలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొంది, ఆనందంగా తిరుగుముఖంపట్టారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్, అధికారులు భక్తులకు మజ్జిగ, మంచినీరు అందించారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు అవసరమైన సాయం చేశాయి. గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక దర్శనం కల్పించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పట్టణ సీఐ దాడి మోహన్‌రావు, ట్రాఫిక్ సీఐ టి.శ్రీనుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రయాణం.. భయం భయం



మత్స్యగెడ్డపై నాటుపడవలో ప్రయాణిస్తున్న గిరిజనులు

- మత్స్యగెడ్డలో పడవ ప్రమాదాలు
- పదుల సంఖ్యలో మరణాలు

ముంచంగిపుట్టు: మత్స్యగెడ్డలో నాటు పడవలపై ప్రయాణం భయం భయంగా మారింది. ముంచంగిపుట్టు మండలంలోని ఆరు పంచాయతీలను ఆనుకొని మత్స్యగెడ్డ ప్రవహిస్తోంది. ఆయా ప్రాంతాల వారికి మత్స్యగెడ్డ అవతల ఒడ్డుకు చేరేందుకు నాటు పడవ ప్రయాణమే గత్యంతరం. అయితే నాటుపడవపై పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తుండడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పడవ యజమానుల అలసత్వం గిరిజనుల పాలిట శాపంగా మారింది. కనీస నిబంధనలు పాటించకపోవడంతో గిరిజనుల ప్రమాదాల బారిన పడిప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. చాలా గ్రామాల గిరిజనులు నాటు పడవలపై గెడ్డ దాటుతూ పడవలు బోల్తా పడి ప్రాణాలు బలిగొన్న సందర్భాలెన్నో ఉన్నాయి. మండలంలోని 2007 సంవత్సరంలో కుమ్మరిపుట్టు వద్ద ఆరుగురు, 2011లో గలగండ వద్ద ముగ్గురు, 2014లో కోసంపుట్టు వద్ద ఐదుగురు, 2017లో పేద్దపేట వద్ద ఇద్దరు, మట్టిగూడ వద్ద ముగ్గురు, బుంగాపుట్టు వద్ద ఇద్దరు, 2018 లో మాకవరం వద్ద ఇద్దరు, కుమ్మరిపడ వద్ద ఒకరు, 2021లో పనస వద్ద ఇద్దరు చొప్పున మృతి చెందారు. నిబంధనలు పాటించకుండా అనునిత్యం గిరిజనులు నాటు పడవలపై మత్స్యగెడ్డ దాటుతూ ప్రాణాలు కోల్పోతున్నారు.

ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం

మత్స్యగెడ్డ పరివాహిక గిరిజనులు నాటు పడవలలో ప్రయాణం చేస్తున్నప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఒక నాటు పడవలో 20 నుంచి 25 మంది వరకు ఎక్కించడం నాటు పడవలు మత్స్యగెడ్డ మధ్యలో ప్రమాదాలకు గురవుతున్నాయి. అధికారులు ఎన్నోసార్లు నాటు పడవలపై అధిక సంఖ్యల్లో ఎక్కి ప్రయాణం చేయవద్దు అని చెప్పుతున్నా అధికారుల హెచ్చరికలను నాటు పడవ యజమానులు పట్టించుకోకుండా ప్రయాణం సాగిస్తుండడంతో గిరిజనులు జలసమాధి అవుతున్నారు. ఇప్పటికైనా మత్స్యగెడ్డ పరివాహిక గిరిజనులు నాటు పడవలపై ప్రయాణం చేసేటప్పుడు అధికారుల సూచనలు పాటిస్తూ రాకపోకలు సాగించాలని పలువురు కోరుతున్నారు. కుమ్మరిపుట్టు గెడ్డ నుంచి ముంచంగిపుట్టు వరకు ప్రయాణిస్తున్నారు. మండలంలోని సుజనపేట పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామానికి ఏడు గ్రామాల నర్సీపుట్టు, తల్లాబుతోట. సంకిడిగొంది, సుజనకోట తదితర గ్రామాల నుంచి ముంచంగిపుట్టు ప్రయాణిస్తుంటారు.

నేడు గౌరీపరమేశ్వరుల అనుపు మహోత్సవం

బుచ్చెయ్యపేట: బంగారుమెట్ట, ఎల్.బి. పురం గ్రామాల్లో గౌరీపరమేశ్వరుల అనుప మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. రెండు గ్రామాల ప్రజలు ఉమ్మడిగా ఐదేళ్లకోసారి పండగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. 2016లో పండగ చేయగా, 2021లో కరోనా మహమ్మారితో నిర్వహించలేదు. మరలా ఏడేళ్ల తర్వాత రెండు గ్రామాల పెద్దలు ఉమ్మడిగా సోమవారం గౌరీపరమేశ్వరుల పండగను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. గతేడాది అక్టోబర్ 12న గౌరీపరమేశ్వరుల నిలుపు ఉత్సవాన్ని ప్రారంభించారు. ఆర్నెల్లుగా నిత్యం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఐదు రోజుల క్రితం అమ్మవారికి సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. తాజాగా అనుపోత్సవ కార్యక్రమం సందర్భంగా రెండు గ్రామాల మధ్యన రెండు కిలోమీటర్ల మేర మిరుమిట్లు గొలిపే భారీ విద్యుత్ లైటింగ్ సెట్టింగ్‌లు ఏర్పాటు చేశారు. నేల వేషాలు ప్రతి వీధులోను బళ్ల వేషాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పరుగు పందెం నిర్వహించనున్నారు. మంత్రులు, ప్రభుత్వ విప్, ఎంపీ, ఎమ్మెల్యేలతోపాటు పలువురు నాయకులు, అధికారులు గౌరీపరమేశ్వరులను దర్శించుకోనున్నారు. రాత్రికి భారీ మందుగుండు సామగ్రి కాల్చివేత, డప్పులు, వాయిద్యాల నడుమ సంబరం ఘనంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

మృతుడి కుటుంబానికి చేయూత



ఆర్థిక సాయం అందిస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు

అరకులోయ రూరల్: మండలంలోని పెదలబుడు పంచాయతీ గడుగుడ గ్రామానికి చెందిన సిర్గం మోహన్ అనే ఉపాధ్యాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలై, చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆదివారం మృతుడి కుటుంబాన్ని కలిసి పరామర్శించి, ఆర్థిక సాయాన్ని అందజేశారు. పలువురు మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు.ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు అందేలా కృషి చేస్తామన్నారు. సంఘం నాయకులు నందో, రాజు, నాగరాజు, బుజ్జిబాబు, మధు, మోహన్‌రావు, చంద్రశేఖర్ తదితరులున్నారు.

ఏకలవ్య పాఠశాలలో ఆంగ్ల భాషా దినోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

వై.రామవరం: మండలంలోని పి.యర్రగొండ ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్‌లో ఆదివారం ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ అధ్యక్షతన ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ ఆంగ్లకవి, నటుడు, నాటక రచయిత విలియం షేక్‌స్పియర్ జయంతిని పురష్కరించుకుని ఆంగ్ల భాషా దినోత్సవాన్ని నిర్వహించినట్టు చెప్పారు. షేక్ స్పియర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆంగ్ల భాష వ్యాప్తికి షేక్‌స్పియర్ రచనలు ఎంతో దోహదపడ్డాయన్నారు. భాషాభివృద్ధికి షేక్స్‌పియర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన జయంతిని అధికారికంగా ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాస్టర్ల అభ్యున్నతికి కృషి



నూతన కార్యవర్గ సభ్యులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ప్రతినిధులు

రంపచోడవరం: జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బిషప్ టి.స్టిఫెన్(టి.ఎల్.రావు) సమక్షంలో ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా రెవరెండ్ వనపరి తిమోతి(గూడెం కొత్తవీధి), ఉపాధ్యక్షుడిగా రెవరెండ్ ఐజాక్ శామ్యూల్(అడ్డతీగల), కార్యదర్శి, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా బిషప్ రెవరెండ్ ఐ.చంద్రపాల్ (రంపచోడవరం) ఎన్నికయ్యారు. కమిటీ జాయింట్ సెక్రటరిగా జి.మత్స్యరాజు(జి.మాడుగుల), కోశాధికారిగా డి.రవి కుమార్ (పాడేరు),ఉప కోశాధికారి కోర భూపాతి(గూడెం కోత్తవిధి), రంపచోడవరం డివిజన్ చైర్మన్ రెవరెండ్ వి.మనోహర్, రెవరెండ్ సాల్మన్ (దేవీపట్నం), కోర్ కమిటీ సభ్యుడిగా రెవరెండ్ హోసన్‌బాబు తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంఘం తరపున పాస్టర్ల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు.

మోదమ్మ ఉత్సవాలు ప్రారంభం



మోదకొండమ్మతల్లికి పూజలు చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



అమ్మవారి ఘటాల ఊరేగింపులో భక్తులు

సాక్షి,పాడేరు: మన్యప్రజల ఆరాధ్యదైవం చింతలవీధిలో కొలువుదీరిన మోదకొండమ్మతల్లి ఆలయంలో మూడు రోజుల జాతరను భక్తులు ఘనంగా ప్రారంభించారు. ఆదివారం ఉదయాన్నే పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆలయానికి చేరుకుని అమ్మవారికి పసుపు, కుంకుమ ఇతర పూజాసామాగ్రిని సమర్పించి తొలిపూజ చేశారు.అనంతరం మోదకొండమ్మతల్లి ఉత్సవ విగ్రహం, పాదాలు ప్రతిమ, ఘటాలను ఎమ్మెల్యే మోశారు. చింతలవీధి ఆలయం నుంచి ఘటాలు, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.చింతలవీధి జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సతకంపట్టు మందిరంలో ఉత్సవ విగ్రహం, ఘటాలు, అమ్మవారి పాదాలను ప్రతిష్ఠించారు. అనంతరం అమ్మవారి ఆలయంతో పాటు, సతకంపట్టు వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు మంగళవారం వరకు మూడు రోజుల పాటు మోదమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎంపీపీ వర్తన ముత్యాలమ్మ, సర్పంచ్ వంతాల సీతమ్మ, ఎంపీటీసీ గిడ్డి విజయలక్ష్మి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుడిస నీలకంఠం, పాడేరు మోదకొండమ్మ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, ఇతర ప్రతినిధులు శివరాత్రి శ్రీనివాసు, కొట్టగుళ్లి నాగేంద్ర, ఉప్పల వెంకటరత్నం, ముకుందరావు, లోచలిపుట్టు పాఠశాల హెచ్‌ఎం గుడిస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీ మాధవి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నేతలు

కొయ్యూరు: అరకు ఎంపీ గొడ్డేటి మాధవి జన్మదిన వేడుకలను ఆదివారం ఆమె స్వగ్రామం శరభన్నపాలెంలో ఘనంగా నిర్వహించారు. పాడేరు ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి, ఎంపీపీ బడుగు రమేష్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, సీనియర్ నాయకులు గాడి సత్యనారాయణ, చింతపల్లి ఏఎంసీ చైర్మన్ జె రాజులమ్మ, శరభన్నపాలెం ఎంపీటీసీ సోమాగాంధీ, సర్పంచ్ కె.సత్యనారాయణ, మహిళా విభాగ అధ్యక్షురాలు సావిత్రి తదితరులు ఎంపీ మాధవిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రగొండమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్, జిల్లా గ్రేవెన్స్ సెల్ అధ్యక్షుడు జి.మహేష్, నేనుసైతం చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ పాల్గొన్నారు. పలువురు పార్టీ నేతలు ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు

అరకులోయ రూరల్: కొయ్యూరు మండలం శరభన్నపాలెంలో జరిగిన అరకు ఎంపీ గొడ్డెటి మాధవి జన్మదిన వేడుకల్లో అరకులోయ ఎంపీటీసీ సభ్యుడు ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాధవికి పుష్పగుచ్ఛం అందజేసి ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మోదకొండమ్మ మాలధారణ ప్రారంభం

మాడుగుల రూరల్: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, మాడుగుల గ్రామ దేవత మోదకొండమ్మ మాలధారణ కార్యక్రమం ఆదివారం ప్రారంభమైంది. ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు పుల్లేటికుర్తి శ్రీనివాసరావు, 25 మంది భక్తులు అమ్మవారి మాలలు ధరించారు. వైశాఖ మాసం కావడంతో తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముప్పై ఏళ్ల క్రితం స్థానిక రిటైర్డు ఉద్యోగి గన్నంరాజు సుబ్బారావు ఈ మాలధారణ కార్యక్రమం ప్రారంభించారు. నాటి నుంచి ఏటా మాలధారణ భక్తులు సంఖ్య పెరుగుతోంది. 41 రోజుల పాటు నియమ నిష్ఠలతో దీక్ష చేసి ఆఖరి రోజు ఆలయంలో మాల విసర్జన చేస్తారని గురుమాతలు పల్లా సత్తిబాబు, గండి రామకృష్ణ, కోమనాపల్లి కొండబాబు తెలిపారు.